1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

బుధవారం | అక్టోబర్ 09 , 2024 | www.navatelangana.com

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎం అండ్ హెచ్ఓ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ- నకిరేకల్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని నల్లగొండ డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డీప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఓగోడు పిహెచ్సి వైద్యాధికారి యోగస్వీ, హెచ్ఈఓ నరసింహచారి పాల్గొన్నారు.

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- చిట్యాల



పట్టణానికి చెందిన సిలివేరు వెంకటేశ్వర్లును అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వెంకటేశ్వర్లు కొన్నేండ్ల కోదాడ కోర్టులో అడ్వకేట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన10వ తరగతి వరకు చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ ప్రభుత్వ కళాశాల రామన్నపేటలో, డిగ్రీ అంబేద్కర్ కళాశాల హైదరాబాద్, 1992లో ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నేడు కోర్టులో విధుల్లో చేరుతున్నట్లు తెలిపారు. చిన్ననాటి స్నేహితులు, పురాప్రముఖులు ఆయన్ను అభినందించారు.

మార్కెట్ కమిటీ నియామకమెప్పుడో...

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ(అవంతీపురం) నియామకం ఇప్పట్లో అయ్యే అవకాశం కనిపించడం లేదు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజుల వ్యవధిలోనే గత కమిటీలను జీఓ 122 ద్వారా పూర్తిగా రద్దు చేశారు. ఆ తరువాత ఆయా మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్నా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీలకు పాలకవర్గం నియమిస్తున్నప్పటికీ మిర్యాలగూడ మార్కెట్ కమిటీకి మోక్ష కలగడం లేదు. ఉమ్మడి జిల్లాలోనే అతి పెద్ద మార్కెట్‌గా పేరొందిన మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ(అవంతీపురం)కు తీవ్ర పోటీ నెలకొనడం కారణంగా కమిటీని ఎంపిక చేయడంలో జాప్యం జరుగుతుందని ప్రచారం జోరుగా జరుగుతుంది.

- కొన్నేండ్లుగా భర్తీ కాని కమిటీ
- పోటీల్లో అన్ని వర్గాల నాయకులు
- తలనొప్పిగా మారిన ఎంపిక



నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ముందు నుంచి ప్రధాన డిమాండ్‌గా మారింది. మిర్యాలగూడ,దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడ్గులపల్లి వరకు పరిధిలో ఉన్న ఈ మార్కెట్ కమిటీకి చైర్మెన్ పదవికూడా ఎమ్మెల్యే పదవితో సమానంగా ఉంది. దీంతో ఈ పదవికి తీవ్ర పోటీ నెలకొంటుంది. ప్రస్తుతం మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవిని జనరల్ మహిళకు రిజర్వ్ చేయగా ఆ పదవి కోసం చాలామంది పోటీ పడుతున్నారు. ఆ సామాజిక వర్గమే కాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలు కూడాపోటీ పడుతుండడంతో పాలకవర్గాన్ని ఎంపిక చేయడంలో ఆలస్యమవుతుంది. ఇప్పటికే సంవత్సరకాలం గడిచిపోయిందని ఎవరికో ఒకరికి అవకాశం ఇస్తే వచ్చేసారి ఇంకో వర్గానికి అవకాశం దక్కేదని పలువురుచర్చించుకుంటున్నారు.

రైతులతోపాటు వ్యాపారులు పోటీ...

మార్కెట్ కమిటీ పాలకవర్గంలో రైతులతోపాటు వ్యాపారులు కూడా పదవులు దక్కుతున్నారు. చైర్మెన్,వైస్ చైర్మెన్ పదవులను రైతు కుటుంబం నుంచి వచ్చిన వారికి అవకాశం ఇవ్వాలని ప్రధాన డిమాండ్ ఉన్నప్పటికీ కొన్ని సందరాల్లో వ్యాపారవర్గాలకు కూడా చైర్మెన్ పదవిని కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. కమిటీ డైరెక్టర్లలో అన్ని మండలాలకు చెందిన రైతులకు అవకాశం ఇవ్వడంతోపాటు కమీషన్ మర్చంట్స్, రైస్ మిల్లుల తరుపున వారికి కూడా డైరెక్టర్లను కేటాయించే అవకాశం ఉంది. కాని ప్రస్తుతం చైర్మెన్; వైస్ చైర్మెన్ పదవులకు అన్ని సామాజిక వర్గాలకు చెందిన నాయకులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్‌లో మొదటి నుంచి పనిచేసిన వారితోపాటు ఇతరులు కూడా పోటీ పడుతున్నారు. రైతుల శ్రేయస్సు కోసం పనిచేసే చైర్మెన్ పదవిని రైస్‌మిల్లుల తరుపున ఒక మిల్లర్ చైర్మెన్‌పదవి ఇవ్వాలని కోరడంతో పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- సన్నాలకు ప్రత్యేకంగా 82 కేంద్రాలు
- గిట్టుబాటు ధరకు రూ.500 అదనపు బోనస్
- నవతెలంగాణతో నల్లగొండ డీఎస్ఓ వెంకటేశ్వర్లు ముఖాముఖి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ముఖాముఖి



వానాకాలం పంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నల్లగొండ జిల్లాలో. నేటి నుంచి ప్రారంభిస్తున్నట్టు జిల్లా సివిల్ సప్లై అధికారి వి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఐకేపీ, సహకార సంఘం మెప్మా ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై డీఎస్ఓ వెంకటేశ్వర్లుతో నవతెలంగాణ ముఖాముఖి...

జిల్లాలో మొత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని?

జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం.

సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు. ?

82 ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు ఏం చర్యలు తీసుకుంటున్నారు.?

గన్ని సంచులతో పాటు, బార్దాన్, వర్షానికి ధాన్యం తడవకుండా ఉండేందుకు ప్రత్యేకంగా టార్పాలీన్లు సరఫరా చేస్తున్నాం.

జిల్లావ్యాప్తంగా సన్న రకం ధాన్యం కొనుగోలు ఎన్ని మెట్రిక్ టన్నులు రావచ్చు అని అంచనా?

2.80 లక్షలు మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం వస్తుందని అంచనా వేశాం.

దొడ్డు రకం వరి ధాన్యం ఎన్ని మెట్రిక్ టన్నుల రావచ్చు అని అంచనా?

4.70 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం వస్తుందని అంచనా వేశాం.

మిల్లింగ్ ట్యా గింగ్ పూర్తి అయిందా?

రాష్ట్రస్థాయిలో ప్రక్రియ కొనసాగుతుంది.

సన్నరకం, దొడ్డు రకం ఏ గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఎంత?

సన్న, దొడ్డు రకం ధాన్యానికి గ్రేడ్-ఏ రూ.2320 (క్వింటాల్‌కు) సాధారణ ధర 2300, సన్న రకం వరి ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.?

ప్రతి కొనుగోలు కేంద్రంలో కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతి సెంటర్‌లోనూ రెండు మ్యాశ్చరైజ్ మీటర్లు, నాలుగు వేయింగ్ స్కేలు, 30 టార్పాలిన్లు ఉంటాయి. టెంటు, 10 చైర్లు ,విద్యుత్ సౌకర్యం ఉంటుంది. తాగునీరు, కావలసిన సౌకర్యాలు అన్నీ కల్పిస్తున్నాం.

ధాన్యం కొనుగోలు లో ఇబ్బందులు ఎదురైతే ఎవరిని సంప్రదించాలి? ఏమైనా టోల్ ఫ్రీ నెంబర్ ఉందా?

డీఎస్ఓ ఆఫీస్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నాం. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుంది. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్ ...9963407064, టోల్ ఫ్రీ నెంబర్1800-425-00333

ధాన్యం కొనుగోలు పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు ఎప్పటి వరకు టార్గెట్ చివరి తేదీలు నిర్ణయించుకున్నారా.?

ధాన్యం కొనుగోలు చేసేందుకు చివరి తేదీ అనేది ఏమీ ఉండదు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.

సన్న బియ్యం వరి ధాన్యాన్ని గుర్తించేందుకు ప్రత్యేకంగా సాంకేతికత ఉందా?

ఇప్పటికే వ్యవసాయ శాఖ రైతులు పంట వేస్తున్నప్పుడు ఏ పంట వేస్తున్నారనేది ఏఈ ఓ ల ద్వారా నమోదు చేశారు.

మొత్తం కొనుగోలు కేంద్రాల్లో ఐరీష్ విధానాన్ని ప్రవేశపెడుతున్న క్రమంలో జిల్లాలో ఎంతమందికి శిక్షణ ఇచ్చారు?

ప్రతి సెంటర్‌లోనూ ఐరీష్ ఉంటుంది. నిర్వాహకులకు ఇప్పటికే శిక్షణ పూర్తయింది. గత సంవత్సరంలో శిక్షణ ఇచ్చాం. ఈ సంవత్సరంలో కూడా శిక్షణ ఇచ్చాం.

ధాన్యం విక్రయించే క్రమంలో రైతులు పాటించాల్సిన నిబంధనలు ఏమిటి?

రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేముందు 17శాతం తేమ, 3 శాతం తాలు లేకుండా ఆరబెట్టుకొని తేవాలి.

కొనుగోలు కేంద్రాల్లో కమిటీల పాత్ర ఏంటి?

కొనుగోలు కేంద్రంలో ఎవరైతే కొనుగోలు చేస్తున్నారో జాగ్రత్తగా కొనుగోలు చేయాలి. వారికి ప్రతి క్వింటాల్‌కు రూ.32 ఇస్తున్నాం.ధాన్యం లారీల్లో లోడ్ చేసి మిల్లుకు పంపించే ప్రతి వాహనానికీ ట్యాగ్ చేస్తున్నాం.

ఎమ్మెల్యే వీరేశంకు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ -నకిరేకల్



విదేశీ పర్యటన ముగించుకొని మంగళవారం స్వదేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు మంగళవారం శంషాబాద్ విమానాశ్రయంలో నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్న తరుణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్, బిజిఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచుపల్లి గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

విదేశీ పర్యటన దిగ్విజయంగా ముగించుకొని మంగళవారం నకిరేకల్ పట్టణానికి విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వీరేశం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీడీవో చంద్రశేఖర్, డిఆర్డిఏ డిపిఎం మోహన్ రెడ్డి, ఏటిఎం నరహరి , సిసి కొండ మట్టయ్య ఉన్నారు.

రాష్ట్ర అసోసియేట్‌కు ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ -నకిరేకల్

పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో నకిరేకల్ మండలం నుండి రాష్ట్ర అసోసియేట్ కు నలుగురు ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగాలగిశెట్టి సత్యనారాయణ, కప్పల యాదయ్య, ముసుకు కవిత, ఎంఏ కరీంలను ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారికి మండల శాఖ అధ్యక్షులు వంటల ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి చిక్కుల సుధాకర్ అభినందించారు. నకరేకల్ మండలం నుండి రాష్ట్ర శాఖలో స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సంతాపం తెలిపిన దైదరవీందర్

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ఎస్‌కే. మదర్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

శ్రీ మహా లక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనం

నవతెలంగాణ- చిట్యాల

పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో మంగళవారం కనకదుర్గాదేవి శ్రీ మహాలక్ష్మి దేవి గా గులాబీ రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు.బుధవారం రోజున ఉదయం 9 గంటలకు చిన్నారులకు సరస్వతి పూజ నిర్వహించనున్నట్లు, పలు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని ఆలయ చైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా నల్గొండ పట్టణంలో పానగల్ రోడ్డు ఎన్జీవో కాలనీలో మంగళవారం అన్నదాన పోషకులు లక్ష్మయ్య దంపతులు దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రంజిత్, భవాని స్వాములు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : బ్రహ్మంగారి గుట్టపై శివ సమేత కనకదుర్గ దేవాలయంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ నెల 10, 11 వ తేదీల్లో అమ్మవారికి పంచామృత అభిషేకాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవాలయ ప్రధాన గురు భవానులు రామావత్ హరినాయక్, గురుభవాని జల్లెల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుభవాని కదారి వెంకన్న, గురుభవాని పాశం అశోక్, కుమార్ గురుభవాని, మన్యం కృష్ణ గురుభవాని రాయల కృష్ణయ్య, మల్లేష్ గురుభవాని, సురేష్ భవాని, చారి, భవాని మాలదారులు, పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

చండూరు :హర్యానాలో మూడోసారి అధికారం లోకి రావడం పట్ల , జమ్మూ కాశ్మీర్లో మొట్టమొదటిసారి అత్యధిక స్థానాలు గెలుపు పొందిన సందర్భంగా మంగళవారం స్థానిక చౌరస్తాలో బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి, మిఠాయి పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఓబీసీ అధికార ప్రతినిధి కోమటిక వీరేశం , మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, డైరెక్టర్ బోడా ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, సముద్రాల వెంకటేశ్వర్లు, రావిరాల శ్రీను పాల్గొన్నారు.

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ- చండూరు



అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వ్యవసాయ కార్మిక కుటుంబాలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం నేటికీ ఇవ్వలేదన్నారు. ముఖ్యంగా ప్రతి మహిళకూ 2500 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు కానీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం మందికి రుణమాఫీ అందలేదని వెంటనే రైతులందరికీ 2 లక్షల లోపు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గ్రామంలో మురికి కాలువలు, డ్రెయినేజీ, రోడ్లు, అనేక మౌలిక వసతులపై అలాగే ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగాప్రభుత్వం చొరవ చూపాలని, 9వ శాఖ మహాసభలో తీర్మానం చేశారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం , గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం ప్రజాసంఘాల నాయకులు కర్నాటి సుధాకర్ కర్నాటి వెంకటేశం పెద్దగోని నరసింహ పాల్గొన్నారు.

చేతబడులను ప్రజలు నమ్మొద్దు

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



భానుమతి చేతబడులను ప్రజలు నమ్మొద్దని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు మద్ది రడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కనగల్లు మండలంలోని లింగాల గూడెం లో బాణామతి చేతబడితో ప్రజలు భయాందోళన గురవుతున్నారని వార్తాపత్రికలో వచ్చిన విషయాన్నికి స్పందించిన జన విజ్ఞాన వేదిక బృందం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో మూఢనమ్మకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకోవడం కోసం కొంతమంది అమాయకమైన ప్రజలను ఎంచుకొని వారి ఇండ్లలో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, జీడి, నవధాన్యాలు కలిపి ఒక బొమ్మను తయారు చేసి మూట రూపంలో కట్టి వారి ఇండ్లలో వేసి భయభ్రాంతుల గురి చేయడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా వారికి ఏదో అవుతుందనే భయంతో దేవుళ్ళ పేరుతో మంత్రగాళ్ల దగ్గరికి వెళ్లే అవకాశముందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచన చేయాలని, కొంతమంది వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజలని మోసం చేయడం జరుగుతుందని, బాణామతి చేతబడి, నరబలులు లాంటివి నమ్మొద్దు అనిచెప్పారు. జనవిజ్ఞాన వేదిక సైన్స్ టెంపర్ ని డెవలప్‌మెంట్ చేసే కార్యక్రమంలో భాగంగా అందరినీ చైతన్యవంతులు చేస్తున్నామని పేర్కొన్నారు. సమత రాష్ట్ర కన్వీనర్ దగ్గుపాటి విమల మాట్లాడుతూ ప్రజల నిరక్షరాస్యతను ఆయుధంగా చేసుకొని వాళ్లలో భయాందోళన నింపుతున్న వారికి జన విజ్ఞాన వేదిక సరియైన బుద్ధి చెబుతుందని విద్యార్థులు, యువకులు, చదువుకున్న వారు ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండి ప్రజల్లో నిరక్షరాస్యులను మంత్రాలు, తంత్రాలు పేరుతో మోస పోకుండా చైతన్యవంతులు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాఫెల్, జిల్లా కార్యదర్శి జంజరాల సైదులు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీబీ నిర్మూలన దిశగా వైద్య శిబిరాలు

నవతెలంగాణ -నాంపల్లి



మండలంలో టీబీ నిర్మూలన దిశగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇస్రాత్ ఉన్నిసా, డాక్టర్ తరుణ్ తెలిపారు. మంగళవారం మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన లక్ష్మణపురం ప్రాజెక్టు ఏరియాలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 125 మందికి పైగా ప్రాజెక్టులో పని చేసే కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రాజెక్టు ఏరియాలో డస్ట్ అలర్జీ చర్మ వ్యాధులు , శ్వాస సమస్యలు , టీబీ కేసులు వచ్చే అవకాశం ఉన్నందువలన ముందు జాగ్రత్తగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి కళ్యాణి, సూపర్వైజర్, సిబ్బంది, వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ ఎమ్స్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు

నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లున్నట్టు ఏడీఏ దేవ్ సింగ్ తెలిపారు. మంగళవారం స్థానిక రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మంచినీరు, టార్పాలిన్లతో పాటు నాలుగు వేయింగ్ మిషన్లు, రెండు మాయిశ్చర్ మిషన్లు, విద్యుత్ సౌకర్యం, బాత్రూంల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణంగా ధాన్యంలో 17శాతం తేమ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు సన్న నరకం ధాన్యం గ్రేడ్ ఏ ధాన్యానికి క్వింటాకు రూ.2320 సాధారణ రకం ధాన్యానికి రూ.2300 ధరతో పాటు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిశర్మ ఏవో సైదానాయక్, ఎంపీఓ, ఏపీఎం, పీఏసీఎస్ సీఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కాడేట్లకు శిక్షణ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



31(టి)బీఎన్, ఎన్‌సీసీ నల్లగొండ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో వార్షిక క్యాంపును ఈ నెల11వరకు నిర్వహిస్తున్నామని ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి కల్నల్ టిఎం .లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కాంపులో 600 మంది బాల, బాలికలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి హాజరై శిక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా మంగళవారం ఎన్‌సీసీ కాడేట్లు డ్రిల్, ఫైరింగ్, గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ పొందారు. అదేవిధంగా ఫైర్ సేఫ్టీ, సైబర్ సెక్యూరిటీ, ట్రాఫిక్ అవగాహన శిక్షణ, యోగా, స్వచ్ఛభారత్ తదితర అనుబంధ శిక్షణను పొందుతారని తెలిపారు. ఈ శిక్షణలో లెఫ్టినెంట్ కల్నల్ శశిధర్ రావు, సుబేదార్ మేజర్ ఎల్.మాధవరావు ,27 మంది సిబ్బంది పాల్గొన్నారు.

పశు వైద్యం చేయాలంటే... ప్రయాస పడాల్సిందే

- ఇబ్బందులు పడుతున్న వైద్యసిబ్బంది, రైతులు
- ఆక్రమణకు గురవుతున్న పశు వైద్యశాల స్థలం

నవతెలంగాణ - నాంపల్లి



మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో పశువులకు వైద్యం చేయాలంటే పశు వైద్యులు నానా ప్రయాస పడుతూ కంపచెట్లు ముళ్ల పొదలు, మురికి గుంతలు దాటుకొని వెళ్లి వైద్యం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మండలంలో ఎక్కువగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన గ్రామం మల్లపురాజుపల్లి ఈ గ్రామంలో చాలామంది రైతులకు పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు ఉన్నాయి. ఈ గ్రామం వెటర్నరీ ఆసుపత్రికి సుమారు పది కిలోమీటర్ల దూరం ఉండడంతో తరచూ గోపాలమిత్రులు ఈ గ్రామానికి వచ్చి ఇక్కడ మూగజీవాలకు వైద్య సేవలు అందజేస్తున్నారు. అయితే గ్రామంలో పశువులకు వైద్య సేవలు అందించడం కోసం తాజా మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ రెడ్డి పదవీ కాలంలో ఆరు గుంటల గ్రామ కంఠభూమిని కేటాయించారు. అక్కడే పశువులను కట్టేయడానికి స్టాండును కూడా ఏర్పాటు చేశారు. ఏవైనా మూగజీవాలు అనారోగ్య బారిన పడినప్పుడు ఆ స్టాండ్ మధ్యలో తోలి వాటికి ఇంజక్షన్లు, ఇతర వైద్యం చేస్తారు. అయితే ఆ 6 గంటల భూమిని ఇటీవల కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ చెత్తాచెదారం తెచ్చి అక్కడే పడేస్తూ అక్కడ పశువులకు వైద్యం చేసే అవకాశం లేకుండా పెంట కుప్పలు పోస్తున్నారు. దీంతో అక్కడ పెద్దపెద్ద చెట్లు పెరిగి ఆ స్టాండ్ వద్దకు మనుషులు పోలేని పరిస్థితి ఏర్పడింది. అక్కడే గ్రామపంచాయతీ పైప్‌లైన్ ఎయిర్ వాల్ లీక్ అయ్యి బురద మయంగా మారి పెంట కుప్పల వాసన దోమలతో చుట్టుపక్కల నివాస గృహాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే ఆ పెంట కుప్పలను తీయించేసి, పైప్ లైన్ లీకేజీని బాగు చేయించి ఆ స్థలంలో చెట్లు లేకుండా తొలగించి స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా పశు వైద్యానికి అనుకూలంగా మార్చాలని కోరుతున్నారు.

స్టాండు దగ్గరికి పోలేకపోతున్నాం
బాతుక లక్ష్మయ్య, రైతు



పశువులకు సూదులు వేయించాలన్న స్టాండు దగ్గరికి పోలేకపోతున్నాం. గ్రామపంచాయతీ పైపులైన్ ఇక్కడే పగిలిపోయి మొత్తం బురదగా మారింది. పెంట కుప్పలు పోయడం వలన ఇక్కడ వాసన వస్తుంది. పెద్ద పెద్ద చెట్లు మొలిసాయి అధికారులు పెంట కుప్పలు తీయించి, పైపులైను బాగు చేయించి చెట్లు కొట్టించాలి. ఈ భూమిని ఎవరూ కబ్జా చేయకుండా కంచె వేయించాలి.

చెట్లతో ముసుకుపోవడంతో ఇబ్బందిగా ఉంది
సత్యనారాయణ, గోపాలమిత్ర



పశువులకు, గేదెలకు ఇతర ఏ మూగజీవాలకైనా పగలైనా, అర్ధరాత్రి అయినా మేము అక్కడికి వైద్యం చేయడానికి వెళ్లాల్సి వస్తుంది. చెట్లలో నుంచి స్టాండ్ వద్దకు వెళ్లలేని పరిస్థితి . భయంగా వెళ్లి వైద్యం చేయాల్సి వస్తుంది. పశువులకు వైద్యం చేయాలంటే అక్కడి పరిసరాలను శుభ్రపరిచి మాకు, రైతులకు సహకరించాలి.

దసరా వచ్చింది... వెలుగులు తెచ్చింది

నవతెలంగాణ - శాలిగౌరారం



ఆరు నెలలుగా అంధకారంలో మగ్గిపోతున్న గ్రామాలకు దసరా కొత్త వెలుగులు తెచ్చింది. వీధి దీపాలు మరమ్మతులకు నోచుకోక చీకట్లో ఉన్న గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా నూతన వీధి దీపాలను అమరుస్తున్నారు. శాలిగౌరారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేస్తుండటంతో రాత్రి వేళ వీధులు వెలుగులు విరజిమ్ముతున్నాయి. గతేడాది దసరా సందర్భంగా వేసిన దీపాలు ఆరు నెలలకే వెలగకుండా పోయాయి. అప్పటి నుండి మరమ్మతులు చేయకపోవడంతో గ్రామాలు అంధకారంలో ఉండిపోయాయి. పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలభివృద్ధి నిర్వీర్యమైంది. పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడంతో తామేమి చేయలేకపోయామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగతో తమ గ్రామాలలో వెలుగులు వచ్చాయని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పొనుగోడు రిజర్వాయర్‌లో రెండు మృతదేహాలు లభ్యం




నవతెలంగాణ-గరిడేపల్లి
మండలంలోని పొనుగోడు రిజర్వాయర్‌లో మంగళవారం రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ సంతోష్ నగర్‌కు చెందిన చికెన్ షాప్ నడిపిస్తున్న మోదాల నరసింహ(40) గుర్తించారు. మహిళా మృతదేహం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన పేరబోయిన అనూష(35)గా గుర్తించారు. రెండు మృతదేహాలను మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్, వేములపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు స్వాధీనం చేసుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి
తిరుమలగిరి మున్సిపాలిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నూతనకల్, తుంగతుర్తి మండలాలకు సంబంధించిన రూ.30 లక్షల విలువ చేసే 80 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాల్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్ వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-మోతె
కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు పేదలను విస్మరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు మంగళవారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొండ రాములు బానోతు లచ్చిరాం ఎస్.కె జానాబీ అధ్యక్షతన జరిగిన పార్టీ మోతెమండల ఎనిమిదో మహాసభ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను మర్చిపోవటం విడ్డూరంగా ఉందని విమర్శించారు దేశంలో మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వలన మైనార్టీ



మతాలపై రోజురోజుకు దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని ఆయన గగ్గోలు వ్యక్తం చేశారు రాష్ట్రములో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఈ హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తా మన హామీ ఏమైందని ప్రశ్నించారు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు ఇచ్చిన హామీలుపూర్తి చేస్తామని అధికారంలోకొచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు రైతులందరికీ రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తామని చెప్పిన ఆ హామీ సగం మంది కూడా వర్తించలేదన్నారు ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పథకాన్ని సీనియర్ నాయకులు కొండ రాము లు ఆవిష్కరించారు ఈ మూడు సంవత్సరాల్లో జరిగిన నివేదికను పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి ప్రవేశపెట్టారు ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మేదరమెట్ల వెంకటేశ్వర్రావు జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు జిఎస్ కిన్నెర పోతయ్య కాంపాటి శ్రీను చర్లపల్లి మల్లయ్య నాగం మల్లయ్య సోమ గాని మల్లయ్య కే సత్యనారాయణ కుండ భాస్కర్ బూడిద లింగయ్య పిడమర్తి అశోకు ఎర్రబోయిన మల్సూరు పాల్గొన్నారు

డిజిటల్ సర్వే వివరాలను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-హుజూర్‌నగర్
పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాలుగో వార్డ్‌లో సేకరించిన ఫ్యామిలీ డిజిటల్ సర్వే వివరాలు ఆన్లైన్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. తదుపరి పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద జరుగుతున్న గృహ నిర్మాణ సముదాయాల పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు రాజేందర్ రెడ్డి కమీషనర్ యాకూబ్ పాషా ఏఈలు ఏఏటలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం ఊరట

నవతెలంగాణ-చిలుకూరు
రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం పోరాట కల్పిస్తుందని చిలుకూరు మండల ఆర్ఐ స్వాతి అన్నారు. మంగళవారం మండలంలోని పలు వెంచర్లను పరిశీలించి ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాళ్ల పర్మిషన్ కోసం అప్లికేషన్ పెట్టుకున్న వారికి ప్రస్తుత ప్రభుత్వం అప్లికేషన్ పెట్టుకున్న వాటిని పరిశీలన చేసి రిజిస్ట్రేషన్లు చేయాలని సూచించినట్లు ఆమె తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అర్హత కలిగిన వారు తమ భూములను ప్రభుత్వ నియమ నిబంధనల



ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు పంచాయతీ కార్యదర్శి ఎస్. కె షరీపుద్దీన్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వనం సందీప్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న డయేరియా మెడికల్ క్యాంపు



నవ తెలంగాణ-చింతలపాలెం
మండల కేంద్రంలో డయేరియా మెడికల్ క్యాంపు కొనసాగుతున్నదని డా సచిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చింతలపాలెం గ్రామంలో డయేరియా ప్రబలటంతో మెడికల్ క్యాంప్ నిర్వహించడంతో పాటు ఇంటింటికి సర్వే చేయడం జరిగినది అన్నారు. ఇంకో రెండు రోజులు పాటు మెడికల్ క్యాంప్ నిర్వహించాలని, ఆర్ డబ్ల్యుఎస్ వారు వచ్చి వాటర్ శాంపిల్స్ తీసుకొని వెళ్ళారని, గ్రామపంచాయతీ వారు పైపు లికేజీలను సరి చేసి మంచినీటి సరఫరా చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ సిబ్బంది తో బ్లీచింగ్ వేయడం జరుగుతుందని, ఈ మెడికల్ క్యాంప్ ను లోకల్ ఎంపిడిఓ భూపాల్ రెడ్డి గారు విజిట్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ వినోద్, ఏఎన్ఎమ్ నాగకళ్యాణి, ఎమ్ఎల్ హెచ్ పి శ్రీలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ బి రాములు, సైదులు, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎమ్స్ గోవిందమ్మ , వరలక్ష్మి సింధూజ, సుజాత, ఆశ కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

'నాసిరకంగా రోడ్డు నిర్మాణం పట్ల చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-హుజూర్ నగర్
పట్టణంలోని లింగగిరి బైపాస్ రోడ్డు నుండి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు సుమారు ఒక కిలోమీటర్ మేర ఇటీవల నిర్మాణం చేసిన రోడ్డు పనులు నాసిరకంగా ఉన్నాయని ఉస్మానియా జేఏసీ నాయకులు సోమ గాని నరేందర్ గౌడ్ ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య అన్నారు మంగళవారం రోడ్డు ను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం చేసి రెండు నెలలు గడవక ముందుకే రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఏర్పడ్డాయని అదే విధంగా రోడ్డుపై కూడా గుంతలు పడ్డాయన్నారు ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కొట్టుకపోయిందన్నారు ప్రస్తుతం నిర్మిస్తున్న డివైడర్ పనులు కూడా



నాసిరకంగా ఉన్నాయన్నారు నాసిరకంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై అందుకు సహకరిస్తున్న పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

భూమిపై విచారణ చేసి న్యాయం చేయాలి



- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పందిరి మహేష్

నవతెలంగాణ-గరిడేపల్లి
మండలంలోని కల్మల్ చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని గంగానగర్‌లో 144 సర్వే నెంబర్లో గల 15 గుంటల తన సొంత భూమిపై సర్వే చేసి తనకు న్యాయం చేయాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పందిరి మహేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2020లో తమ సొంత భూమి 15 గుంటను రెవెన్యూ అధికారులు ఇతరులకు పట్టా చేసి తమకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయమై ఈ ఏడాది కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విచారణలో కలెక్టర్‌కు తసిల్దార్ తప్పుడు రిపోర్టు పంపించారని ఆరోపించారు. ఈ విషయమై ఉన్నతాధికారులు గ్రామంలో విచారణ చేసి భూమి సర్వే చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

తహసీల్దార్ బండ కవిత వివరణ: గంగానగర్‌లోని 144 సర్వే నెంబర్లో 15 గుంటల భూమిని ఆర్ఐ ప్రవీణ్, సర్వేయర్ కాజా ఇచ్చిన నివేదికను కలెక్టర్ పంపినట్లు తెలిపారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం

- కుక్కలు పీక్కుతింటున్న మాంసం విక్రయం
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కోదాడరూరల్
మాంసం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పట్టణంలోని ఓ దుకాణంలో గొర్రె పొట్టేలు దట్టెన్ని వేలాడ దియడంతో మాంసాన్ని వీధి కుక్కలు తింటున్న వీడియో సోషల్ మాధ్యమాలలో వైరల్‌గా మారింది. మున్సిపాలిటీ పరిధిలోని మటన్ దుకాణాలు అనేకం ఉన్నాయి. కానీ వాటిని ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండానే వాటిని కోస్తున్నారు. సంతలో చనిపోవడానికి సిద్ధంగా ఉన్న పొట్టేళ్లను మేకలను తీసుకుని వచ్చి కూడా వాటిని రూ.800లకు అమ్ముతూన్నా మున్సిపల్ అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దసరా పండుగ సీజన్ కావడంతో గొర్రె పొట్టేళ్ల, మేక మాంసానికి మంచి గిరాకీ ఉంటుంది. అసలు మేక మాంసానికి గొర్రె మాంసానికి రేటు వ్యత్యాసం ఉంటుంది కానీ అమ్మే క్రమంలో ఒకే రేటుతో అమ్ముతు పట్టణ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పుడు మాంసం కొట్టు దుకాణధారుడు పట్టించుకోకపోవడంతో వీధి కుక్క దుకాణంలో వున్న మాంసపు ధట్టెన్ని తినడంతో ఆ మాంసం తినే వారు అనారోగ్యానికి గురువుతారని పశువైద్యాధికారులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా నాసిరకం మాంసం అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి అని పట్టణవాసులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య !

నవతెలంగాణ-నేరేడుచర్ల


ఫైల్ ఫొటో.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నేరేడుచర్ల పట్టణం చింతబండలో మగళవారం చోటుచేసుకుంది. ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని చింతబండ కాలనీకి చెందిన ఎడ్ల సైదులు(44) కూలిపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతను కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం వలన మనస్తాపం చెంది తన ఇంట్లోని ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కి చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య జానమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-మద్దిరాల


ఫైల్ ఫొటో.

ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతంతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై యం వీరన్న తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన భూతం కృష్ణ(24) మంగళవారం తన వరి పొలం కోపియ్యడం కోసం వరికోత మిషన్ రావడం కోసం తన పొలం చుట్టూ ఉన్న విద్యుత్ వైర్‌ను తొలిగించే సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్ తన చేతికి తగిలి విద్యుత్ షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి వెంకన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

హాజీమ్ జన్మదిన వేడుకలు


నవతెలంగాణ-కోదాడ టౌన్
కోదాడ పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువజన నాయకులు మహమ్మద్ హాజీమ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నివాసంలో కాగ్రెస్ నాయకులు స్నేహితుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి అనాథ ఆశ్రమంలో పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేగ శ్రీధర్, రఫీ చిలుముల వెంకటేష్ లాజర్ కొండల్ ముస్తఫా పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-చిలుకూరు
నేడు మండలంలోని బేతవోలు జెడ్పీ హైస్కూల్లో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్టు గ్రామ ఎన్జీఎం యూత్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ముసుకల నిర్మల వీరారెడ్డి సాయిలి హేమలత నవీనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు నేడు ఉదయం 10 గంటల లోపు పేర్లు నమోదు చేయించుకుని పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.15016, ద్వితీయ బహుమతి రూ.12,016, తృతీయ బహుమతి రూ.10,016, 4వ బహుమతి 8,016 అందజేయబడుతుందన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులుగా గుజ్జ భాస్కర్

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గుజ్జ భాస్కర్ నాలుగోసారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాదులో మంగళవారం జరిగిన పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర 35వ కౌన్సిల్ సమావేశాల్లో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. వీరి ఎన్నిక పట్ల తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాటి సుధీర్ రెడ్డి ,పోతురాజు చంద్రశేఖర్ ,రఘుపతి, సంతోష్ కుమార్ ,శ్రీదేవి జిల్లా బాధ్యులు గోసుల వెంకన్న, శ్రీరాములు, గొడుగు అబ్బయ్య, పోలేపాక వీరమల్లు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి ఉత్తంకమార్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కోదాడరూరల్



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతి చెందడంతో హైదరాబాదులోని వారి కుటుంబాన్ని మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమాటి నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు లు హైదరాబాదులోనీ వారి నివాసంలో మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నలమాద పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఎమ్మెల్యే స్థల పరిశీలన



నవతెలంగాణ-తిరుమలగిరి
మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలనకు వస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఎమ్మెల్యే సామేల్ తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 98 లోగల ఇరవై ఎకరాల స్థలాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా కేజీ టు పీజీ అన్ని వసతులతో కార్పొరేట్ స్థాయి రెసిడెన్షియల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 20 పాఠశాలలు ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలానికి ఒక పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేసి దసరాకు ముందే 11న శంకుస్థాపన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పాఠశాల నిర్మాణంతో ఈ ప్రాంత పేద విద్యార్థులకు మంచి నాణ్యత ప్రమాణాలతో కూడిన ఆంగ్ల విద్యాబోధన జరుగుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,కౌన్సిలర్ ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఫత్తేపురం సుధాకర్,కందుకూరి లక్ష్మయ్య, 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత పాల్గొన్నారు.

'ఉపాధి'లో సాంకేతిక సమస్యలను గుర్తించాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అప్పారావు

నవతెలంగాణ-పెన్ పహాడ్
2021 నుండి 2024 ఆర్థిక సంవత్సరం వరకు మండలంలో చేపట్టిన పూర్తి చేసిన ఉపాధి హామీ పనులను ఆన్ లైన్లో సాంకేతిక సమస్యల కారణంగా పెండింగ్ చూపిస్తున్న వాటిని గుర్తించి, కంప్లీట్ మోడ్ లోకి తీసుకురావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అప్పారావు అన్నారు. మండలం ఉపాధి హామీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో రానున్న ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపు మూడు అంశాలకు ప్రాధాన్యతలు కల్పిస్తామని అందులో ప్రథమంగా సహజ వనరుల రక్షణ కొరకు చెరువులు, కాలువల పూడిక తీత, మొక్కలు పెంచడం, ద్వితీయంగా వ్యవసాయానికి సహకారంగా కోళ్ళ ఫాంలు, గొర్రెల షెడ్ల నిర్మాణం, తృతీయంగా టాయిలెట్లు తదితర పనులు గుర్తించడం జరుగుతుందని, అలా గుర్తించిన పనులకు గ్రామ పంచాయతీ నుండి ఆమోదం పొందాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు మండల తహసిల్దార్, వ్యవసాయ అధికారి, ఎస్ఐ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో



ఏ, ఏ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తారని తెలిపారు. మహిళా శక్తి ద్వారా కోళ్ల పెంపకం, డెయిరీ ఫాంకు తదితర లోన్లు మంజూరు చేస్తున్నట్లు, హాస్టల్ పిల్లలకు బట్టలు కుట్టించడం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఓ రవి, ఈసీ మహేష్, ఏపిఎం అజయ్ నాయక్, టిఏలు ఏకస్వామి, బుచ్చన్న, రాంకుమార్, వెంకటేశ్వర్లు, అనూష, కంప్యూటర్ ఆపరేటర్లు నగేష్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు

నూతనంగా-కోదాడరూరల్
ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని పశువైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 50వేల రూపాయల మందులను గ్రామంలోని దాతల సహకారంతో పాడి రైతులకు పంపిణీ చేశారు. దాతలు సహకారంతో కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని గేదెలకు లింగ నిర్ధారణ వీర్యం మార్కెట్లో రూ.670 ఉండగా ప్రభుత్వం కేవలం రూ.250లకు మాత్రమే అందిస్తుందని అన్నారు. ఈ వీర్యం పశువులలో వాడి కృత్రిమ గర్భధారణ చేయడం వలన 90శాతం ఆడ దూడలే పుడతాయని ఒకవేళ రెండుసార్లు తర్వాత ఎద ఫెయిల్ అయితే రైతుకు రూ.500 రిటర్న్ ఇస్తారని, పశువులకు మగ దూడ జన్మించినట్లైతే రైతుకు 500 రూపాయలు రిటర్న్ ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తవరపు పాండురంగారావు, తొండపు సతీష్, పిఎసిఎస్ చైర్మన్ నంబూరు సూర్యం,రేవూరి వెంకటాచారి, ముత్తవరపు గిరి, కాసాని రామారావు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, ఖాన్, పశు వైద్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాల నియామకం ఎప్పుడో

- తుంగతుర్తి నియోజకవర్గంలో నాలుగు వ్యవసాయ మార్కెట్లు
- రెండు మహిళలకు, రెండు జనరల్‌కు కేటాయింపు

నవతెలంగాణ-తిరుమలగిరి
తుంగతుర్తి నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీ చైర్మెన్ నియామకంపై రోజురోజుకు జాప్యం కొనసాగుతోంది. చైర్మెన్‌ల నియామకాలు ఎమ్మెల్యే చేతిలో ఉన్నప్పటికీ ఎందుకు నియమించడం లేదనే విషయంపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో నాలుగు వ్యవసాయ మార్కెట్లు తిరుమలగిరి, మోత్కూరు, శాలిగౌరారం తుంగతుర్తి గతంలో వీటిలో రెండు మహిళలు రెండు జనరల్ అభ్యర్థులకు కేటాయించగా.. తిరుమలగిరి ఓసి మహిళ, మోత్కూర్ బీసీ మహిళకు శాలిగౌరారం మరియు తుంగతుర్తి ఓసి జనరల్‌గా కేటాయించారు. ప్రభుత్వం మారడంతో గత పాలకవర్గాలు రద్దయి కొన్ని నెలలు కావస్తున్నా.. నేటికీ పాలకవర్గాన్ని నియమించకపోవడంలో అంతర్యం ఏమిటని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని తిరుమలగిరి, మోత్కూరు, శాలిగౌరారం, తుంగతుర్తి చైర్మన్‌ల నియామకాలపై స్థానికంగా ఉన్న నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం ఏకాభిప్రాయం కుదరకపోవడం ఈ జాప్యానికి కారణమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ఆధిపత్య పోరు కారణంగా నాయకుల, కార్యకర్తల మధ్య రోజు రోజుకు దూరం పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా కిందిస్థాయి నాయకుల్లో సమన్వయ సాధన ఎమ్మెల్యేకు కత్తి మీద సాములా మారడంతో మార్కెట్ కమిటీ



చైర్మెన్ నియామకంపై జాప్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది.

ఎమ్మెల్యేపై ఒత్తిడి
ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పలుచోట్ల మార్కెట్ కమిటీలకు పాలకవర్గం నియామకాలు చేపట్టారు. దీంతో తుంగతుర్తి నియోజకవర్గంలో కూడా ఆశావాహుల నుంచి ఎమ్మెల్యేకు ఒత్తిడి ఎక్కువైనట్లు తెలుస్తుంది. నియోజకవర్గంలో సీనియర్ జూనియర్ నాయకులతో పాటు కొత్తగా పార్టీలో చేరిన నాయకుల మధ్య భేదాభిప్రాయాలు ఉండడంతో చీలిక తెచ్చే ప్రమాదం పొంచి ఉన్నట్లు పలువురు భావిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది మాసాలు గడుస్తున్నా మార్కెట్ చైర్మెన్‌లను అధికారికంగా ప్రకటించక పోవడంతో రైతాంగం నిరాశతో ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా త్వరగా నియోజకవర్గంలోని నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలను అధికారికంగా ప్రకటించాలని రైతాంగం కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com

ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి మల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో బీఆర్ఎస్ సభ్యత్వ ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. పార్టీ సభ్యత్వం ఉన్న ఏ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎల్లవేళలా ఆదుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీ బాలగోని నరసింహ, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బుర్ర శ్రీశైలం, మోటే నరేష్, నాయకులు ఆవుల శ్రీధర్, గురుజాల సంజీవరెడ్డి, వీరమల్ల వెంకటేశం, కొండగడప చింటూ, బోయపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట మంగళవారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో దొంతి రాములు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసీరుద్దీన్, పీఏసీఎస్ డైరెక్టర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఎలంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండలఅధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు గూడూరు కనకమ్మ, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్, గ్రామ శాఖ అధ్యక్షులు సత్య ప్రకాష్, మాజీ మిల్క్ చైర్మన్ సుడుగు బాల్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.యాకూబ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వళ్ళాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ ,మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో..

పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



చిట్యాల ఐలమ్మ.మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందామని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణకేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఐద్వా జిల్లా 3వ మహాసభలు నిర్వహించారు.ఈ మహాసభకు జిల్లా అధ్యక్షురాలు ఆవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు.మహాసభల ప్రారంభ సూచికంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి జెండావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయని విమర్శించారు.అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ అవేమీ నెరవేరలేదన్నారు.బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులను కాలరాస్తూ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తూ, మనుధర్మ శాస్త్రంలో మహిళలను ఇంటికే పరిమితం చేయాలని, అణచివేతకు గురిచేయాలని, మహిళల దుస్తుల కారణంగా అత్యాచారానికి గురవుతున్నారని మోడీ ప్రభుత్వం చెబుతుందని విమర్శించారు.భక్తిమయంలో ఉంచి వారిని రాజకీయంగా ఎదగకుండా కుర్చీలను కాపాడుకుంటున్నారన్నారు. మహిళలు రాజకీయ పరిస్థితులను గురించి అవగాహన పెంచుకోవాలన్నారు..కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.ప్రజాపాలన పేరుతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు ఇవ్వకుండా కాలయాపన చేసి ఉచితంగా గ్యాస్‌కు సబ్సిడీ ఇస్తున్నానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని మహిళలు పోరాటాలకు కదలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల,సహాయ కార్యదర్శి మల్లెపల్లి లలిత, కోశాధికారి కల్లూరి నాగమణి, బత్తుల జయమ్మ కేసురెడ్డి జయమ్మ, రేష్మ,మాయరాణి, ఆవుల కలమ్మ,గోపమ్మ,వసంత పాల్గొన్నారు.

గ్రామాలను మున్సిపాలిటీగా చేస్తే పేదలు ధనవంతులయ్యారా?

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-మోత్కూర్



గ్రామాలను మున్సిపాలిటీలుగా చేస్తే పేదలు ధనవంతులు అయ్యారా అని, అన్ని మున్సిపల్ ప్రాంతాలలో ఉపాధిహామీ పనులు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సీపీఐ(ఎం) మోత్కూర్ మున్సిపల్ పట్టణ రెండవ మహాసభ రాచకొండ రాములమ్మ, కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో మున్సిపల్ ప్రాంతాలలో ఉపాధిహామీ చట్టాన్ని ఆదర్శవంతంగా అమలుచేస్తున్నారని తెలిపారు.తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.అనేక గ్రామాలను కలిపి మున్సిపాలిటీలు ఏర్పాటుచేసినంత మాత్రాన ప్రజలు కోటీశ్వర్లుగా ధనవంతులు ఎలా మారుతారని ప్రశ్నించారు.అన్ని మున్సిపాలిటీలలో ఉపాధిపనులను ప్రారంభించి పేదలకు పనులు కల్పించాని కోరారు.ఈ మహాసభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లాకమిటీ సభ్యులు బొల్లుయాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి,పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు నాయకులు మెతుకుఅంజయ్య,కూరెళ్ల నర్సింహా, తాహేర్,పిచ్చమ్మ పాల్గొన్నారు.

పంటలు, ఎరువులపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం వ్యవసాయ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని వీరవల్లిలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా కార్యక్రమాన్ని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ లో పంటలు ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పంటలలో ఎక్కువగా వాడుతున్న ఎరువులు, వాటి ఉపయోగం, కాల క్రమంలో భాగంగ గ్రామంలో జరిగిన అభివృద్ధి,వృత్త పట్టంలో



భాగం గా గ్రామంలో పండిస్తున్న ముఖ్యమైన పంటలు ,కాలానుగుణ క్యాలెండర్ లో పంటలు వాటి చీడ పీడల నివారణాపద్ధతులు, వ్యవసాయంలో ఉన్న సమస్యలు, పారిష్కారాలు,అధిక దిగుబడికి పాటించాల్సిన మెళకువలను రైతులకు, గ్రామస్తులకు వివరించారు. తదుపరి గ్రామ అభ్యుదయ రైతులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ నరేందర్ రెడ్డి , రావెప్ ఇన్‌చార్జి నిర్మల, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె మమత, వీరవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అయిన అనిల్ కుమార్, అభ్యుదయ రైతులు చింతల సురేందర్‌రెడ్డి, సురవరం చంద్రశేఖర్ రెడ్డి, కంచి మల్లయ్య, రేగు మహేష్, సురుగు మహేష్, విద్యార్థినులు శ్యామలరాణి,జోత్స్న, ప్రీతి, అంజలి, పూజలు పాల్గొన్నారు.

పీఆర్టీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పలువురికి చోటు

నవతెలంగాణ-రాజపేట



పీఆర్టీయూఎస్ 35 వ, రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో రాజపేట మండలానికి చెందిన పలువురు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకమైనట్లు మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పారుపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యం.శశికుమార్, నమిల ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, గణిత స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు బి.పరమేష్, బేగంపేట ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు కె.ప్రదీప్‌కన్నా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారన్నారు. ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూధన్,మండల అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-వలిగొండరూరల్



రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అనీఫ్ అహ్మద్ అన్నారు.మంగళవారం హైదరాబాదులో నిర్వహించిన 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన్ను రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షులు పసల విజయానంద్, కార్యదర్శి సోమ్లానాయక్, అమిజ్ అహ్మద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



దుర్గాదేవి మండపం వద్ద అన్న ప్రసాదం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలోని 13వ వార్డులో శ్రీ దుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిథిగా డాక్టర్ మూల శ్వేతప్రియాంక-సుధీర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బత్తుల విప్లవకుమార్‌గౌడ్, దేప రాజు, ఆలెచిరంజీవి, ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షులు తొర్పునూరి నర్సింహాగౌడ్, అధ్యక్షులు సిద్దగోని శ్రీకాంత్‌గౌడ్, కడెం వెంకటేశ్, మార్గం స్వామియాదవ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ అలంకారంలో అమ్మవారి దర్శనం

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని మాత్మ గాంధీ కూడలి వద్ద ఏర్పాటుచేసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల దుర్గా అమ్మవారు మంగళవారం శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం నిర్వాహణ పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అన్ని రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 రూపాయల బోనస్ చెల్లించాలని రైతు సంఘం సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని 25 శాతం వరకు పూర్తయ్యాయన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల తక్కువ రేటుకే ప్రైవేటు వ్యాపారులకు అనుకుంటున్నారని విమర్శించారు. యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రతి గింజలు కొనుగోలు చేయాలని అన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం బోనస్‌ను ఎగ్గొట్టడం కోసం సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ చెల్లిస్తామని చెప్పడంతో పాటు వడ్ల సైజును కొలిచి ప్రభుత్వం యొక్క నామ్స్ ప్రకారం ఉంటేనే బోనస్ చెల్లిస్తామని చెప్పడం అన్యాయమన్నారు.జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ మండలానికి ఆ మండలంలో ఉన్న పార్ బాయిల్డ్ రైస్ మిల్లులకు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, రైతు సంఘం నాయకులు యాదిరెడ్డి, మన్నే పద్మా రెడ్డి, బోయపల్లి పురుషోత్తం రెడ్డి, గొంగిడి వెంకటరెడ్డి, కందాల సుధాకర్‌రెడ్డి, కూసుకుంట్ల అయన్ రెడ్డి, మేకల నరసింహులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వవిప్ బీర్లఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



అన్నారు.మంగళవారం యాదగిరిగుట్ట మండలం గౌరాయ పల్లి, గ్రామం లోని చెరువులో 30,000 చేప పిల్లలను కలెక్టర్ హనుమంతు కె.జెండగేతో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100శాతం సబ్సిడీతో చేపపిల్లలను చెరువులలో వదలడం వల్ల మత్స్యకారులకు, ముదిరాజులకు ఆర్థికంగా ఎదగడానికి వీలుంటుందన్నారు.మత్స్య కారులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి నుండి నీళ్లు విడుదల కావడంతో మత్య కారులు అందరు అభివృద్ధిపథంలో ముందుకెళ్లాలన్నారు.మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం చేపల ఉత్పత్తిని పెంచడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్ళడానికి మహిళా శక్తి స్కీమ్ ద్వారా జిల్లాలో కొత్తగా మహిళాసంఘాలు ఏర్పాటు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారామ్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సంజయ్, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు కృష్ణ, ఝాన్సీ, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ చైతన్యరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడ్లరాంరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏమాల ఏలేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల నాయకులు కళ్లెం జహంగీర్, పన్నీరు భరత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ మోరికి మోక్షమెప్పుడో.. ఆదమరిస్తే అంతే..

- అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిలువుటద్దం

నవతెలంగాణ-రామన్నపేట

అధికారుల నిర్లక్ష్యానికి ప్రమాదకరంగా మారిన ఈ మోరే నిలువుటద్దమని చెప్పవచ్చు.వివరాల్లోకి వెళితే..మండల కేంద్రంలోని రామన్నపేట నుండి వెళ్లే రోడ్డులోని పెద్ద మసీదు వద్ద మోరి పూడికతో పూడుకోవడంతో దానిని తొలగించడానికి సంవత్సరం క్రితం పూరి పైకప్పును అధికారులు తొలగించి పూడిక తీశారు. తర్వాత ఆ మోరిపై కప్పు వేయడం మర్చిపోవడంతో అది ప్రమాదకరంగా మారింది. పాత బస్టాండ్ నుంచి మల్లికార్జున రైస్‌మిల్ వరకు రోడ్డు వెడల్పు కూడా లేదు. వాహనం ఎదురుగా వస్తే మరొక వాహనం పోయే పరిస్థితి కూడా అక్కడ లేని పరిస్థితి. అక్కడ ఏ ప్రమాదం ఏర్పడుతుందోనన్న భయాందోళనను అక్కడ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఆదమరిచి ఏ వాహనదారుడు ప్రమాదవశాత్తు అందులో పడితే తీవ గాయాలు పాలుకావడమో, మృత్యువాత పాడడం తప్పదని చెప్పొచ్చు.మోరీ పైకప్పు వేయాలని,ప్రయాణరహితంగా తయారు చేయానలి అక్కడి ప్రజలు పంచాయతీ సెక్రెటరీ లేకపోవడంతో ఇటీవల ప్రత్యేకఅధికారి తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు.స్పందించిన తహసీల్దార్ యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేసి ప్రజల భయాందోళనను దూరం చేస్తామన్నారు.చాలా సమస్యలను దసరా పండుగలోపు పంచాయతీ కార్యదర్శి చేత పరిష్కరింపజేస్తానని తెలిపారు.



కేర్చుపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

కేర్చుపల్లి గ్రామానికి గతంలో వస్తున్న బస్సును యథావిధిగా పునరుద్ధరణ చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కందాడి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కేర్చుపల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక ఏండ్ల పాటు గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చేదని, ఈ మూడు నెలల నుండి బస్సు రావడం లేదన్నారు.బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రభుత్వ ఆర్టీసీ అధికారులు వెంటనే గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని బస్సును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం, సహాయకార్యదర్శి కందుడి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కందగట్ల సాయిరెడ్డి, లోడే మల్లేశం, దయ్యాల సత్యరాములు, గంధం అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులు పండించిన ధాన్యాన్ని మండల రైస్‌మిల్లులకే కేటాయించాలని వినతి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండల వ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యాన్ని మండలంలో గల 11 రైస్ మిల్లులకుకేటాయించాలని మంగళవారం.రైతు సంఘం ఆధ్వర్యంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కోట రామచంద్రారెడ్డి మాట్లాడారు.వానాకాలం వరి కోతలు ప్రారంభమయ్యాయని ఐకేపీ,పీఏసీఎస్ ద్వారా ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మార్కెట్‌లో వచ్చిన మండలవ్యాప్తంగా ధాన్యాన్ని పోచంపల్లి మండలంలో మొత్తం 11 పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులకే మండలానికి సంబంధించిన రైతుల ధాన్యాన్ని 11 మిల్లకే కేటాయించాలని కోరారు. గతంలో పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు కొంత కేటాయించిన మిగతా ధాన్యాన్ని ఇతర మండలాలకు ఇతర జిల్లాలకు కేటాయించడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు.అక్కడి రైస్ మిల్లర్లు క్వింటాల్‌కు రెండు కిలోలు నుండి మూడు కిలోల చొప్పున తరుగు పేరుతో రైతులకు ధాన్యాన్ని కోతపెట్టారన్నారు.తద్వారా రైతులు తీవ్రమైన నష్టానికి గురయ్యారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు యాద్‌రెడ్డి, గొంగిడి వెంకట్‌రెడ్డి,మన్నె పద్మారెడ్డి, బోయపల్లి పురుషోత్తంరెడ్డి, వారాల వెంకట్‌రెడ్డి, కందాల సుధాకర్‌రెడ్డి, అయిల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మేకల నరసింహ,పాండురెడ్డి, బాల్‌రెడ్డి,బొక్క ధర్మారెడ్డి,పద్మారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ దేవాలయంలో అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, దేవాలయ అధ్యక్షుడు సురుకంటి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజయ్ బాబు, బడుగు మాణిక్యం, కనకారెడ్డి, కానుక శేఖర్‌ముదిరాజ్, ఉష్కాగుల రమేష్, చింతల సుధాకర్,పాలడుగు వెంకటేశం, పిల్లలమర్రి మధుసూదన్ ,శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కొరకు లింగస్వామి, గట్టు పవన్,అనురాధ,రాంరెడ్డి,ఉయ్యాలపల్లవి, సిల్వేరుశ్రీశైలం,మనుకుంట్ల జంగయ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-మోత్కూర్

సీపీఐ(ఎం) మోత్కూర్ మండల 8 వ మహాసభలో ఆ పార్టీ మండల కార్యదర్శిగా మూడోసారి గుండు వెంకటనర్సు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకల్లూరి మల్లేశం మంగళవారం తెలిపారు.అనంతరం నూతన మండలకార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై, ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్వహించడంతో పాటు , మండలంలోని అన్ని గ్రామాలలో, ప్రజాసంఘాలను బలోపేతం చేసి, ప్రజా పునాది పెంచుకుంటామన్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, నిరంకుశ విధానాలను, గ్రామాలలో, సభలు నిర్వహించి ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజల్లో ఉంటూ, ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వహామీలను ప్రజల వద్దకు చేరేవరకు ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామన్నారు.



ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో బతకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో డాక్టర్లు, నర్సులు, ఏఎన్ఎం, ఆశాలు, సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.తీరొక్క పూలతో పలు వరుసలలో బతుకమ్మలను పేర్చి అందంగా ముస్తాబుచేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో బతుకమ్మ ప్రాధాన్యతను తెలియజేస్తూ ఉయ్యాల పాటలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో ఆడిపాడారు. అంతకుముందు వైద్య పరికరాలకు(శమీ పూజ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రసాద్‌రావు, రామ కోటేశ్వరరావు, రజిని,జూనియర్ అసిస్టెంట్ గణేష్, ఆరోగ్యమిత్ర కాటమయ్య,నర్సింగ్‌సిస్టర్స్, ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలోని శారాజీపేట గ్రామంలో (పిహెచ్సి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బతుకమ్మ వేడుకలు, వైద్యులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బతకమ్మ పండగ విశిష్టత తెలియజేస్తూ బతుకమ్మలని పేర్చి, ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ సామూహికంగా ఆడి పాడారు.

అదేవిధంగా ఆలేరు మండలకేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆవరణలో, నిర్వహించిన బతుకమ్మ వేడుకలకి, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు.వివిధ రకాల పూలతో బతకమ్మలను పేర్చి మహిళలు మహిళలు ఆడి పాడారు. ఆకర్షణీయంగా తీసుకువచ్చిన బతుకమ్మలకు నిర్వాహకులు శంకర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గుడోలు కళాకారులు, మహిళలు , స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆలేరులో...

మోటకొండూర్: యాదాద్రి జిల్లా మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు డాక్టర్ విజయ్,తమ వైద్య సిబ్బంది సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్ సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.తీరొక్క పూలతో బతుకమ్మల పేర్చి ఆడి పాడుతుండగా.. జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యశోద,డీఐఓ డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శిల్పిని, డీపీహెచ్ ఎన్ఓ సత్యవతి, ఎల్తేజికేటర్ శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ ఆడి పాడారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అప్పుడే వారి నిజమైన జీవితాల్లో బతుకమ్మ సంబరాలు కలలు నెరవేరుతాయన్నారు.డాక్టర్ విజయ్ 25 మంది ఆశా కార్యకర్తలకు, ఆయా జయమ్మకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల చేత బతుకమ్మ చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో .డాక్టర్ విజయ్, ఎంఎల్‌హెచ్‌పీలు డాక్టర్ శివాని, హారిక, పార్వతమ్మ,హెచ్ఈఓ నరసింహ, హెల్త్ సూపర్వైజర్లు సుగుణ అంజుమ్, ఆరోగ్య కార్యకర్తలు సుభాషిని పద్మావతి, నిర్మల అరుణ ధన, విజయ రాణి, స్టాఫ్‌నర్స్ రజిత, ఫార్మాసిస్టు మమత, హెల్త్ అసిస్టెంట్స్ సైదులు అంజయ్య ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఎల్‌డీ కంప్యూటర్ సందీప్, ఆయా జయమ్మ, అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్టరూరల్ : రాష్ట్ర అసెంబ్లీ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి సతీమణి అనిత, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి అనిత అసెంబ్లీ మహిళ ఉద్యోగస్తులతో కలిసి బతుకమ్మ ఆడారు.

హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు లైట్ వెహికల్స్ మోటార్స్ డ్రైవర్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రథమ చికిత్స నిర్వహించి బిపి 50 మంది, షుగర్ 20 మంది , ఫీవర్ 25 మందికి పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు దూడల సురేష్, సంఘం అధ్యక్షులు మండలం రామ్మూర్తి, డ్రైవర్ సంఘం అధ్యక్షులు గోరంట్ల రాజు, పాములపర్తి రామచంద్రారెడ్డి, జానీ ,రాము, కరుణాకర్ ,రాజు, డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలపరిధిలోని మానాయికుంట గ్రామానికి చెందిన బోడ అవిలమ్మ కొద్దిరోజుల కింద కురిసిన వర్షాల కారణంగా మూసీకాలువలో పడి మృతి చెందింది.వరద బాధితుల సహాయం కింద బోడ అవిల్లమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపు నుంచి రూ. 5 లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల నాయకులు, గ్రామకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసరబాదలో... సమస్యలు తిష్ట

- సమస్యలతో స్వాగతం పలుకుతున్న గ్రామం
- పారిశుద్య లోపంతో కాలనీలు అస్తవ్యస్థం
- పట్టించుకోని కార్యదర్శి





నవతెలంగాణ సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండలం కాసరబాద గ్రామంలో సమస్యలు తిష్ట వేశాయి. నడి రోడ్డుపై మురికి గుంతలు, పూడిపోయిన మురికి కాలువలు, కాలువల చుట్టూ పిచ్చి మొక్కలు, పగిలిపోయిన నల్ల గుంతల సమస్యలతో గ్రామం స్వాగతం పలుకుతోంది. సమస్యలను చెప్పుకునేందుకు ఆ గ్రామ కార్యదర్శి అసలు గ్రామానికే రావడం లేదని ఫోన్ చేస్తే స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న ఆ గ్రామంలోనే పారిశుధ్యం లోపించింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది కాసరబాద పరిస్థితి. గ్రామంలోని మెయిన్ రోడ్డుతో సహా అన్ని వీధుల్లో మురికి కాలువలు పూడికతో పూడిపోయి రోడ్లపైకి నీరు ప్రవహిస్తున్నాయి. సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం కార్యదర్శులను గ్రామ ఇంచార్జ్‌లుగా నియమించింది. సమస్యలను పరిష్కరించాల్సిన కార్యదర్శి అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో గ్రామంలో సమస్యలు నానాటికీ పెరిగి పోతున్నాయి. మురుగు కాలువలు పూడిక తీయకపోవడంతో పాటు నల్లా నీరు సక్రమంగా రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కార్యదర్శికి చెప్తే.. సొంతంగా చేసుకోమన్నారు

గ్రామ పంచాయితీకి సమీపంలో దంతాల అరుణ ఇంటి ముందు గ్రామ పంచాయితీకి సంబంధించిన నల్లా పైపు పగిలి రోడ్లపైకి నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా నల్లా నీరు మురుగు నీటితో



కలుషితమవుతుండడంతో ఆ మహిళ పలుమార్లు కార్యదర్శి నవీన్‌కు సమస్య పరిష్కరించాలని విన్నవించింది. దీంతో మీ ఇంటి ముందు సమస్యను మీరే పరిష్కరించుకోవాలని, గుంతను తవ్విస్తే తిరిగి కనెక్షన్ ఇప్పిస్తానని చెప్పారు. దీంతో నాలుగు రోజు క్రితం మెయిన్ రోడ్డులో గుంతను తవ్వి రేకు కప్పి ఉంచారు. ట్రాక్టర్లు ఎక్కువగా ఉన్న గ్రామంలో గుంత ప్రమాదకరంగా ఉన్నాసదరు కార్యదర్శి కనెక్షన్ ఇప్పించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు..

గ్రామానికి చెందిన మునగాల ప్రమీళ ఇంటి ముందు గ్రామ పంచాయితీ బోరింగు ఉంది. ఆ బోరింగు మధ్యలో విరిగిపోయి కిందికి వేలాడుతుంది. చుట్టు పక్కల ప్రజలంతా ఆ బోరింగుపైనే ఆధారం. అయినా విరిగి పోయిన బోరింగును సరి చేసుకొని కష్టపడి నీటిని తీసుకోవాల్సి వస్తుందని కార్యదర్శిని రిపేర్ చేయించాలని కోరితే పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి పట్టించుకోని కార్యదర్శిపై చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సీపీఐ(ఎం) నాయకుని మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఐ(ఎం) నేరేడుచర్ల పట్టణ రెండవ శాఖ కార్యదర్శి మాజీ వార్డు సభ్యులు ఎడ్ల సైదులు(44) అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కొదమ గుండ్ల నగేష్‌లు మంగళవారం నివాళు లర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని చింత బండలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని, ఆయన మరణం పార్టీకి తీరనిలోటని వారన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అనంత ప్రకాష్, పల్లె వెంకట్ రెడ్డి ఎస్‌కే యాకూబ్, వట్టపు సైదులు, సిరికొండ శీను, గుర్రం ధనమూర్తి, నీలా రామ్మూర్తి, కుంకు తిరుపతయ్య, అనెగంటి మీనయ్య, మర్రి నాగేశ్వరరావు, ధనుంజయ నాయుడు, చిలక రాజు శ్రీను, జిలకర రామస్వామి, రాపోలు నవీన్ కుమార్, నాగార్జున పాల్గొన్నారు.

ఫొటోలకు ఫోజులు కొట్టడానికి కొంచమైనా సిగ్గుండాలి

నవతెలంగాణ-మోత్కూర్

కాళేశ్వరం ద్వారా కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డదని, కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ప్రజలను తప్పుదోవ పట్టించి రైతుల గోస పంచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే గోదావరి జలాలకు కుంకుమార్చనలు చేస్తూ ఈ రోజు ఫొటోలకు పోజులు కొట్టడానికి ఏమైనా సిగ్గుండాలని, మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొనతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రం లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.పదవుల కోసం పరితపించే నాయకులు పాలకులు అయితే ప్రజల పరిస్థితి ఇదే విధంగా ఉంటుందన్నారు.నిజాయితీ ఉంటే కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని, గతంలో ఎన్నడూ లేని విధంగా తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను తెప్పించిన ఘనత గాదరి కిశోర్‌కుమార్ కృషిని గుర్తించాలని కోరారు.సాగు,తాగు నీరు మీద కనీసం కాంగ్రెస్‌కు అవగాహన లేదని ఆరోపించారు.ఇప్పటికీ గోదావరి జలాలైన కల్యాణలక్ష్మీ, సీఎంఆర్‌ఎఫ్,గత ప్రభుత్వం చేసిన వాటినే, మీరు ఇస్తూ ఫొటోలకు ఫోజులిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మందుల సామేలు తుంగతుర్తికి కొత్తగా చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు.

తాటికాయల సూర్యం సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ ఆలేరుటౌన్



సీపీఐఎంఎల్ డివిజన్ బాధ్యులు తాటికాయల సూర్యం సేవలు చిరస్మరణీయమని సీపీఐఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి, యాదాద్రి భువనగిరి జోనల్ కమిటీ కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మ కంటి సిద్ధిరాజు అన్నారు.సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో తాటికాయల సూరం అనారోగ్యంతో మరణించగా ,సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తాటికాయల మల్లయ్య సీపీఐఎంఎల్ పార్టీలో మార్క్సిజం,లెనినిజం,మావో ఆలోచన విధానాన్ని పుణికి పుచ్చుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు ఏరియాలో రైతాంగ సమస్యలపై ఉద్యమాలను నిర్మించారన్నారు.ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్దన్ మాట్లాడుతూ వారి కుటుంబం త్యాగాలని గుర్తు చేస్తూ మాట్లాడారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆ కుటుంబంతో తకున్నటువంటి సాన్నిహిత్యం గురించి వివరిస్తూ, కుటుంబం విప్లవ జీవితానికి అంకితమయ్యారని తన గానంతో కీర్తించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని న్యూ విద్యాభారతి హైస్కూల్‌లో 1998-99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యనేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉడుగు ఊషయ్యగౌడ్, పంతంగి విఠల్, రంగయ్య పాలకూర వెంకటేశం, బాతరాజు సత్యం, చిట్టిపోలు వెంకటేశం, పూర్వ విద్యార్థులు యాట కిరణ్, పాలెం అశోక్‌గౌడ్, రవి, ఉడుగు హరికృష్ణ, నీరుడు వెంకటమురళి, బుడ్డ రవి, చింతల నరేందర్‌రెడ్డి, బుంగపట్ల వసంత, కట్కూరి కిరణ్, జగదీశ్, ముద్దం లింగస్వామి, దేశగోని రాజు, యుగంధర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పుస్కూరి లింగస్వామి, జంగారెడ్డి పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఎంపికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వీరు ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం ఆంగ్లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. తనను ఎంపిక చేసినందుకు రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు పింగళి శ్రీపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డికి , జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఫణి కుమార్, మేకల జానా రెడ్డి, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఏమి రెడ్డి సైదిరెడ్డి, కేశవులుకి కృతజ్ఞతలు తెలిపారు.



పెద్దవూర : పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులుగా పెద్దవూర మండలం ఎంపీపీ ఎస్ బెట్టేలతండా ప్రధానోపాధ్యాయులు వడ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులోషామీర్పేటలో ఎస్ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన 35వ రాష్ట్ర మహాసభలలో ఎన్నుకున్నారు. వీరి ఎన్నిక పట్ల మండల అసోసియేటర్ అధ్యక్షులు పాపిరెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దేవేందర్, రూపా రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

మిర్యాలగూడ: పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా మిర్యాలగూడకు ఉపాధ్యాయుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం హైదారాబాద్ శామీర్ పేటలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ యూనియన్ నూతన శాఖను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఫనికుమార్,ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మిర్యాలగూడ అర్బన్ అధ్యక్షుడు మునగాల రాంరెడ్డి ,ప్రధాన కార్యదర్శి అనుముల సైదిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

తండ్రి కోరికను నెరవేర్చిన తనయుడు

నవతెలంగాణ-చివ్వెంల



ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా స్థిరపడాలన్న తండ్రి కలను తన కుమారుడు నెరవేర్చాడు. మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన గుణగంటి క్రాంతి కుమార్ ఎస్జిటి విభాగంలో ఎంపికయ్యారు. కుటుంబ పోషణ నిమిత్తం ప్రైవేటు ఉద్యోగం చేస్తూనే తన తండ్రి కోరిక నెరవేర్చడానికి తీవ్రంగా శ్రమించి ఎస్జీటీగా ఎంపికయ్యాడు. పెళ్లి అయి కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని పలు ప్రైవేటు సంస్థలలో వివిధ రంగాలలో స్థిరపడినా.. పట్టువదలకుండా తన లక్ష్యానికి మాత్రమే బానిసై ఆయన ఎన్ని చీకటి రోజులను గడిపి నిరుద్యోగ యువతీ యువకులకు ఆదర్శంగా నిలిచారు అనుకోవడంలో ఎలాంటి సందేహం లేదు.

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవ తెలంగాణ -ప్రాంతీయ ప్రతినిధి నల్లగొండ



సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ సంబురాలను ఎస్పీ సతీమణి పూజతో కలిసి ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల పూలతో బతుకమ్మను అద్భుతంగా పేర్చి బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. పది రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం మహిళలకు ఎంతో అద్భుతమైన అనుభూతిని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున బతుకమ్మదసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్బీ డీఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివ రాం రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ, ఏఓ శ్రీనివాస్, సుపరిడెంట్ సబిత, సిఐ రాజశేఖర్ రెడ్డి,ఆర్ఐలు సురప్ప నాయుడు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, మహిళా యస్.ఐలు శ్రావణి,మమత, డీపీఓ మహిళా సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

డీఎస్సీలో ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ -నకిరేకల్

ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో నకిరేకల్ పట్టణానికి చెందిన పుట్ట శ్రీలత ఎస్జీటీలో 77.47మార్కులతో జిల్లాస్థాయిలో 32వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది. పదవ తరగతి వరకు చందుపట్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో, ఇంటర్ నకిరేకల్ పట్టణంలోని దుర్గా కాలేజీలో, డీఈడీ ఏవీఎం కాలేజీలో చదివింది. ఇంటి వద్దనే ఉండి డీఎస్సీకి ప్రిపేరయ్యానని, డీఎస్సీలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి తన భర్త గుండు నాగరాజు, కుటుంబ సభ్యులు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిదని మంగళవారం విలేకరులకు వివరించారు.

ఇసుక డంపుల సీజ్

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండల పరిధిలోని కాసర బాధ గ్రామానికి చెందిన కారింగుల సతీష్ , రాచకొండ బిక్షం, పోల గాని వీరయ్య, పుల్లల వెంకన్న గ్రామంలో అక్రమంగా ఇసుక డంపులు నిల్వ చేశారు.నిల్వచేసి ఉన్న ఇసుక డంపులను సోమవారం రెవిన్యూ సూర్యాపేట రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఎస్సై ఎన్ .బాలు నాయక్ తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-పెన్‌పహాడ్


క్రీడలతో మానసిక ఉల్లాసం పొందవచ్చని కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంగరి గోపి అన్నారు. మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ గ్రామంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన మండలస్థాయి వాలిబాల్ టోర్నమెంట్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.5016, 3016, 2016 లతో పాటుగా షీల్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొన దలచిన వారు 8500485383 నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నూనవత్ సైదులు, రమేష్, ధరావత్ ప్రేమ్ కుమార్, శివరాం, హుస్సేన్, జగదీష్, వెంకటేష్, రవితేజ, శ్రీహస్ పాల్గొన్నారు.

కనకదుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కనక దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని పట్టణ బీఆర్ఎస్ నాయకులు మోత్కూరి సందీప్ అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక 22వ వార్డులో ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవి విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు తాండు వెంకటేష్, తండు సాయి, ఈశ్వర్, అనిల్, సాయి, భరత్, గోపి, దుర్గారావు, దుర్గమ్మ, అరుణ, ఎల్లమ్మ, సులోచన పాల్గొన్నారు.

యతి నర్సింగ్ ఆనంద్ సరస్వతిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యతి నర్సింగ్ ఆనంద్ సరస్వతిని కఠినంగా శిక్షించాలని జమాతే ఉల్మా నాయకులు ముఫ్తి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. జమాతే ఉల్మా ఆధ్వర్యంలో మంగళవారం ముస్లింలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక చిన్న మసీదు నుండి రాజీవ్ చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జామాతే ఉల్మా నాయకులు మౌలానా జావీద్, ముఫ్తి ఇషాక్ సలీం, హాఫిజ్ ఇలియాజ్, హాఫిజ్ యాకుబ్, యూసుఫ్,కౌన్సిలర్లు ఎండి సలీం, జాని, నాయకులు సమి ఖాద్రి, ఎండి అంజాద్, వదూద్, మొయిజ్, సోహెబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజహర్,ఫారూఖ్, గాయాజ్, పర్వేజ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఓటర్ జాబితా పక్కాగా చేపట్టాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రాష్ట్రంలో త్వరలో ఖాళీ కానున్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్‌లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బియస్ లతతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు, వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానం వచ్చే మార్చి 29న ఖాళీ అవుతున్నందున, వీటి భర్తీ కోసం ఓటరు జాబితా రూపకల్పన నిబంధనల ప్రకారం చేపట్టాలని కలెక్టర్లకు సీఈఓ ఆదేశించారు. ఈ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం 19 ప్రకారం, పట్టభద్రులు ఫారం 18 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్ట బద్రులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in అనే వెబ్ సైట్‌లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకుంటారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు జాబితా రూపొందించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల పై కలెక్టర్లకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో సూర్యాపేట, హుజూర్నగర్ రెవెన్యూ డివిజన్ అధికారులు వేణుమాధవ్,శ్రీనివాస్ కలెక్టరేట్ ఏఓ సుధర్శన్ రేడ్డి, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ శ్రీనివాస రాజు, మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాలతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం

- షాషా కంపెనీ భూములను సర్వే చేస్తున్న అధికారులు



నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం బేగంపేట రెవెన్యూ పరిధిలోని 216 సర్వే నెంబర్‌లోని షాషా ప్రాపర్టీస్ ప్రైవేట్ కంపెనీ వారు తమకున్న 140 ఎకరాల స్థలం కంటే ఎక్కువగా కబ్జా చేశారని ఆరోపణలు రావడంతో రెవెన్యూ అధికారులు మంగళవారం సర్వే కార్యక్రమం చేపట్టారు. సమీప బాధిత రైతులు తమ స్థలం కబ్జా చేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తహసీల్దార్లకు విన్నవించుకోగా తహసీల్దార్ దామోదర్, ఆర్ఐ రమేష్, సర్వేయర్ బృందం సర్వే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. 216 సర్వే నెంబర్ లోని అటవీ భూమి 216/2 హద్దురాళ్ళను ఏర్పాటు చేశారు.29వ, బిట్టు హద్దురాలను గుర్తించారు.216 / 30 సర్వేనెంబర్ లోని 8 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తిస్తూ హద్దురాలను ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంత రైతులు, షాషా ప్రాపర్టీస్ ప్రైవేటు కంపెనీ కొనుగోలు చేసిన 140 ఎకరాల హద్దురాలను బుధవారం ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు వివరించారు.పూర్తి నివేదికను రెండు రోజుల్లో సిద్ధం చేసి అధికారులకు సమర్పించనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా సీపీఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, మాజీ జెడ్పిటిసి జల్ల బిక్షపతి గౌడ్, మంత్రాల సుమన్, పలు పార్టీల నాయకులు, బాధిత రైతులు, గ్రామస్తులు సర్వే చేసే సమయంలో ఉన్నారు.

ఎత్తిపోతల పథకంను నిలిపివేయాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల నిరసన


నవ తెలంగాణ-చింతలపాలెం



ముత్యాల కెనాల్ బ్రాంచ్ ఎత్తిపోతల పథకంను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రైతులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, తహసీల్దార్ సురేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. వెల్లటూరు నుండి హుజూర్నగర్ వరకు ముత్యాల కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం రైతులను సంప్రదించకుండానే అమలు పరుస్తున్నమనీ, సంబంధిత రైతులకు ఎలాంటి నోటీసులు అందజేయకుండా తమ భూములు వెల్లటూరు నుండి హుజూర్నగర్ వరకు ప్రజా ప్రయోజనార్థం స్వాధీన పరుచుకొంటున్నామంటూ దినపత్రికల ద్వారా విడివిడిగా తెలియజేయడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న రైతులదరూ ఇంతకు ముందు ఉన్న ఎత్తిపోతల పథకాలు ఉండగా అదే పొలంలో రూ.1550 కోట్లతో నిర్మిస్తున్నారని, ఇంత నీరు మా మెట్ట పొలాలకు అవసరం లేదని, ఈ పథకం ను రద్దుచేయాలని నిరసన, ధర్నా, విన్నపముల ద్వార తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం అవసరమని ఏ ప్రాంత రైతులు కోరిన దాఖలు లేవని, సదరు భూములన్నియూ మెట్ట పంటలకు అనుకూలమైనవని, వీటి కోసం మంత్రివర్యులు అహెూ రాత్రిళ్లు కష్టపడి ఇప్పటికే 16 చిన్న, పెద్దా ఎత్తిపోతల పథకాలు కిష్టపట్టే ప్రాంతాలకు సాధించి పెట్టి అక్కడ రైతాంగ మన్ననలు పొందారని, ఇదేవిధంగా కొనసాగాలి అంటే ఈ పథకంను రద్దు పరిచి రైతులను ఆదుకోవాలని, సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మారెడ్డి, వీరబాబు, శ్రీనివాస రెడ్డి, సీతారాములు, ధనంజయరెడ్డి, భద్రరెడ్డి పాల్గొన్నారు.

మునుగోడులో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ- మునుగోడు



మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ నరేందర్‌కు వినతి పత్రంను అందజేశారు . ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కట్టా లింగస్వామి మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పదో తరగతి పూర్తి చేసిన పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్ , డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో జిల్లా, పట్టణ కేంద్రాలకు వెళ్లి చదువుకోలేక మధ్యంతరంగా విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఇంటర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని, 50 పడకల ప్రభుత్వాస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రజా పతినిధులు అధికారులు స్పందించకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాస రాణి వంశీకృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

బుధవారం | అక్టోబర్ 09, 2024 | www.navatelangana.com

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు మంగళవారం.మండల పరిషత్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, మండల కార్యదర్శి తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య చింతల శ్రీశైలం,బీసీ సెల్ అధ్యక్షులు మక్తల రమేశ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



మాధవరంలో పత్తి దినోత్సవం

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ పత్తి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం గడ్డి పల్లి వారి ఆధ్వర్యంలో రైతులకు పత్తి విత్తనాలు నాటడం వలన కలిగే ప్రయోజనాలను ఆవశ్యకతను వివరించారు. పత్తి సాగుకు సంబంధించిన లా భాలను గ్రామీణ కృషి అనుభవాలను రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు కోమలిక, పావని, వర్షిత, ప్రణతి, హఫ్సా ఉజ్జెన్ పాల్గొన్నారు.



చెర్క జగన్నాధం ఆశయ సాధనకు పునరంకితమవుదాం

నవతెలంగాణ-వలిగొండ

గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి చెర్క జగన్నాధం ఆశయాలను సాదించేందుకు నిరంతరం కృషి చేస్తూ ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవుదామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.మంగళవారం చెర్క జగన్నాథం 27వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండలకేంద్రంలో,గోకారం గ్రామంలో ఆపార్టీ మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్నాథం చిన్నతనంలోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై యువజన సంఘం నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి సీపీఐ(ఎం) నాయకుడిగా నిరంతరం ప్రజల కోసం పనిచేశారన్నారు.గ్రామ సర్పంచ్‌గా ఎదుగడాన్ని చూసి ఓర్చుకొని స్వార్థపరశక్తులు, అభివృద్ధి వ్యతిరేకులు నక్సలైట్లతో చేతులు కలిపి వలిగొండ మండలకేంద్రంలో మధ్యాహ్నం పూట దారుణంగా హత్య చేయించారని విమర్శించారు.ఆయన్ను చంపినంత మాత్రాన సీపీఐ(ఎం) వెనక్కు పోలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య కందడి సత్తిరెడ్డి, కవిడే సురేష్, వాకిటివెంకటరెడ్డి, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ, నాయకులు వేముల లక్ష్మయ్య,రాధారపు మల్లేశం,కొండూరు సత్తయ్య, రాపోతు వెంకులు,కొమ్ము స్వామి, పబ్బు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద విద్యార్థి నక్క గణేశ్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన నక్క లక్ష్మమ్మ, రామ నరసయ్య కుమారుడు నక్క గణేష్ నీట్‌లో ఉత్తమ ఉత్తమ ర్యాంకుతో సంగారెడ్డి లోని ఎమ్మెన్నార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ కాలేజీలో ప్రభుత్వ సీటు సాధించారు నక్క గణేష్ అత్యంత ప్రతిష్టాత్మక కళాశాలలో సీటు సాధించడం పట్ల సహా విద్యార్థులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలో పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. గుండ్రాంపల్లి, చిట్యాల గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయన్నారు. వట్టిమర్తి లో ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణానికి తగిన నిధులు కేటాయించకుండా పనులు నిలిచిపోవడం వల్ల పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు.ఇండ్లతోపాటు చిట్యాల,నేరడ, చిన్న కాపర్తి, ఉరుమడ్ల గ్రామాలలో పేదల ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమికి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గుండ్రాంపల్లి జాతీయ రహదారిపై ఇరువైపులా ఉన్న డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు.అనంతరం గ్రామ శాఖ కార్యదర్శి గా కత్తుల యాదయ్య,సహాయ కార్యదర్శి గా రత్నం యాదయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎండి.జహంగీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, నాయకులు పిన్నింటి నారాయణ రెడ్డి,రెడపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





మోత్కూర్ బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్

ఇటీవల కురిసిన వర్షాలకు మోత్కూర్ బిక్కేరు వాగులోకి నీరు రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారని దీంతో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడి విజ్ఞప్తి చేయడంతో గంధమల్ల చెరువు నుంచి ఆలేరు చెరువులోకి మళ్ళించడం జరిగిందని, దీంతో మోత్కూర్ వాగులోకి నీరు వదిలిపెట్టాలని విజ్ఞప్తి చేశానని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.మంగళవారం మోత్కూర్ బికేరు వాగులోకి వచ్చిన గోదావరి జలాలకు పూజలు నిర్వహించారు.ఈ బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు అందించడంతో రైతులు సంతోషిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మి, నరసింహారెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులుపైళ్ల సోమిరెడ్డి, ఆవిశెట్టి అవిలిమల్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులుపాల్గొన్నారు.

ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని జిబ్లాక్‌పల్లి గ్రామంలో ప్రమాదంలో మరణించిన గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు ప్రభుత్వం డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ తక్కువ వేతనంతో అనేక ఇబ్బందులకు గురవుతూ గ్రామపంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న తంగడపల్లి యాదయ్య(50) గ్రామపంచాయతీ విధులు నిర్వహిస్తుండగా పదిరోజుల కింద తలకు గాయమైందన్నారు.దీంతో అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడన్నారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. గ్రామంలో పరిశుభ్రత కోసం నిరంతరం పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదం జరుగుతే ప్రభుత్వం ద్వారా ఎలాంటి సౌకర్యాలు కూడా కల్పించకుండా చేతులు దులుపుకుంటున్నారని కొన్ని ఏండ్లుగా వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ మరణించిన తర్వాతకి 10000 రూపాయలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళకు కన్వీనర్ పొట్ట యాదమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాబుశ్రీను, కార్మికులు ఉపేందర్, జయమ్మ, శంకర్, శారద,బలరామ్, యాదగిరి, పోచంపల్లి మండల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

నవతెలంగాణ-తుంగతుర్తి

హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.2లక్షల రైతు రుణ మాఫీ కాలేదని అన్నారు. వానకాలం సీజన్ పూర్తి కావస్తున్న నేటికీ రైతు భరోసా ఇవ్వలేదని, మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఆర్థిక సాయం అందలేదని అన్నారు. ఆసరా పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వడం లేదని,ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారం చలాయిస్తుందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవ శిలాపలకాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించి వెంటనే శిలాపలకాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తుంగతుర్తిలోనే నిర్మాణం చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్, మట్టిపెల్లి వెంకట్,తునికి సాయిలు పాల్గొన్నారు.



ఎస్సీవర్గీకరణ అమలు చేయకపోవడం పట్ల నేడు నిరసన

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలను భర్తీ చేయడాన్ని ఖండిస్తూ నేడు ఉదయం 10 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శను జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించి ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం నమ్మక ద్రోహమే అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు వడ్డేపల్లి కోటేష్ కొత్తపల్లి అంజయ్య మల్లెపంగు సూరిబాబు కత్తి విష్ణు మాదిగలు పాల్గొన్నారు.

'వీధిలైట్లను అందజేయడం హర్షణీయం'

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రేగటి రవి,రేగటి వెంకటేష్ లు గ్రామానికి వీధిలైట్లను అందజేయడం హర్షణీయమని మాజీ సర్పంచ్ ఉప్పునూతల ప్రణీత జై చందర్ రెడ్డి అన్నారు. గ్రామంలో వీధిలైట్లు లేక పండుగకు వచ్చిన ప్రజల ఇబ్బందులు చూడలేక మంగళవారం గ్రామంలో 40 లైట్లు అందజేయగా గ్రామ కార్యదర్శికి మాజీ సర్పంచ్ జయచందర్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వీధిలైట్లు అందించినందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆకారపు ఎల్లయ్య,గడ్డం శివ,పోడేటి యాదగిరి, ఆకారపు ముత్తిలింగం,మాజీ సర్పంచ్ ఆకారపు సైదులు,కొల్లూరి నర్సయ్య,నర్సయ్య,భోనగిరి ఉప్పలయ్య పాల్గొన్నారు.



అన్నదానం మహాదానం

నవతెలంగాణ-కోదాడ

అన్నదానం మహాదానమని తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపుడి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో దాతలు రాయపూడి నాగేశ్వరరావు ఉదయలక్ష్మి జ్ఞాపకార్థం స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మనమలు, మనవరాళ్లు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో 200 మంది పేదలకు వికలాంగులకు కార్మికులకు పాదచారులకు, భిక్షాటన చేసే వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

పరామర్శ

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పిల్లి సుందర్ అన్న కొడుకు పిల్లి సతీష్ కొద్దిరోజుల కింద మృతి చెందారు. మంగళవారం దశదినకర్మ సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మేఘారెడ్డి, పూలపెల్లి జనార్ధన్‌రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు ,చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఉప్పలయ్య గంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన జట్టులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి మంగళవారం, యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన జట్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ట్రోఫీలు అందజేశారు.మొదటి బహుమతి రూరల్ పోలీసుల జట్టుకు, రెండవ బహుమతి ట్రాఫిక్ పోలీసుల జట్టుకు, మిగతా జట్టులకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, పన్నీరు భరత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డిజన్మదిన వేడుకలను మంగళవారం నాగార్జున సాగర్ మున్సిపాలిటీలోని ఎంఎల్ ఏ ఇంట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దవూర మండలం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానించి 100 కిలోల కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్అధ్యక్షుడు పబ్బుగిరి ,యూత్ నాయకులు సతీష్ , కిలారి మురళి యాదవ్ , రాజా రమేష్ యాదవ్, శిశుపాల్ రెడ్డి, దండు బిక్షం, పగడాల నాగరాజు,కిలారీ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ వైస్ చైర్మెన్‌కలసాని చంద్రశేఖర్ , మార్కెట్ డైరెక్టర్లు పాండు నాయక్ ,రాములు నాయక్ , మాజీ సర్పంచ్ పాపిరెడ్డి,శ్రీధర్ రెడ్డి, సురేష్ నాయక్ , కెతావత్ నాగేష్ నాయక్ ,కొర్ర శంకర్ నాయక్ , సాలయ్య,శ్రీను నాయక్ ,ముని నాయక్, కిషన్ నాయక్ ,లక్పతి నాయక్ , నాగెండ్ల భాస్కర్ రెడ్డి ,అక్రమ్ ,తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ అధ్యక్షులు పుల్లెంల నర్సింహా,పార్టీ సీనియర్ నాయకులు చేపూరి సత్యనారాయణ,లింగారెడ్డి, ఎల్లయ్య,సైదులు,నాగ చారి,కార్తీక్ వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం...

నాగార్జునసాగర్ : ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కమలా నెహ్రూ ఏరియాస్పత్రిలో దివ్య స్టూడియో సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాతనబోయిన సంతోష్, ఎర్రబోయిన సురేష్, సళ్ళ హనుమంతు రెడ్డి, శ్రీకాంత్ , రేపాకుల సాయి కుమార్, సంతోష్ రెడ్డి, కిషోర్ , వెంకీ, షకీల్, మల్లారెడ్డి , ప్రిన్స్, ప్రసాద్, కారంపూడి శివ తదితరులు రక్తదానం చేశారు . ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, ఖాసీం, మద్దాల భాను, కర్నాటి లింగారెడ్డి గారు, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ , కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ,గడ్డంపల్లి వినయ్ రెడ్డి, ఉంగరాల శ్రీను, పగడాల నాగరాజు పాల్గొన్నారు.


నాగార్జునసాగర్‌లో..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కేతేపల్లి

ప్రస్తుత వానకాలం సీజన్ లో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని మండల ప్రత్యేక అధికారి హరీష్ అన్నారు.వానాకాలం 2024 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం మంగళవారం స్థానిక ఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానాకాలం మండలంలో ఐకెపి పీఏసీఎస్, డీసీఎంఎస్ ల ద్వారా 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా సుమారు 4,40000 క్వింటాలు దొడ్డు ధాన్యం ,50,000 క్వింటాలు సన్న ధాన్యం, గ్రేడ్ ఎ రకానికి క్వింటాలుకు 2320 రూ. ఎంఎస్‌పితో కొనేందుకు ఏర్పాట్లు చేయటంజరుగుతుందని తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగలక్ష్మి , అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ సీఈవో నర్సయ్య ఏపీఎం యాదమ్మ ఏఈఓ లు నాగరాజు, బాలరాజు ఇతర ఐకేపీ, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, AT: CHOUTUPPAL
O.S.No.No.113 OF 2021

Between:-
M/s.Kapil Chit Funds Private Limited, Choutuppal Branch Rep by its legal Officer, R/o.Nalgonda town and District.
....Petitioner/Plaintiff
AND
Bhukya Kurvya and Others
...Respondents/Defendants

To
1.Bhukya Kurvya, S/o.Bhardu , age about 40yrs, Occ:N.D.C. C.Manger, O/o.N.D.C.C.Bank, Ramagiri ,Nalgonda Town & Dist.
2.Velijala Ramulu,Laxmaiah, S/o. Laxmaiah, Age: 54yrs, Occ:Asst Supervisor, R/o.H.No.1-59/A, Market Road,Valigonda (V & M) Yadadiribhongir District.
3.Pedi Veeraiah, S/o.Sambaiah, Ag: 56yrs, Occ:Secretary, R/o. H.No.11-14-11-11/B Haripooli Colony, L.B.Nagar, Hyderabad.
4.Vppalaboina Yadaiah, S/o. Venkatachalam, Age: 50yrs, Occ:Cook, O/o.Govt S.W.Boys Hostel, Valigonda (V & M), Yadadiribhongir District.
5.Syed Khadeer, S/o.Janimiya, Age: 43yrs, Occ: Attender, O/o.M.P.D.O, Valigonda (V & M) Yadadiribhongir District.
6.Katta Shakraiah, S/o.Mangaiah Age: 50yrs, occ: Hostal Welfar Officer, R/o.Plot No.411,Sri Ramachandera Enclave, Ramagiri Nalgonda Town & Dist.

Take Summon that above named Petitioner/Plaintiff filed suit for recovery of amount against you a sum of Rs.66,012=00. So far as number of times Summons were sent through court and Regd. Post to your address of Defendants but one reason or the other it is not served upon you the above case is posted **to 04-11-2024** for your appearance, you will be present before the above said court **by 10-30 a.m.** on the said date by person or pleader otherwise the court will pass appropriate orders against you.

(By Order of the Court)
V.Surender Reddy,
R.VENU, Advocate,
Choutuppal
Date : 07-10-2024

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, AT: CHOUTUPPAL
O.S.No.No.113 OF 2021
Between:-
M/s.Kapil Chit Funds Private Limited, Choutuppal Branch Rep by its legal Officer, R/o.Nalgonda town and District.
....Petitioner/Plaintiff
AND
Bhukya Kurvya and Others
...Respondents/Defendants
To
1.Bhukya Kurvya, S/o.Bhardu , age about 40yrs, Occ:N.D.C. C.Manger, O/o.N.D.C.C.Bank, Ramagiri ,Nalgonda Town & Dist.
2.Velijala Ramulu,Laxmaiah, S/o. Laxmaiah, Age: 54yrs, Occ:Asst Supervisor, R/o.H.No.1-59/A, Market Road,Valigonda (V & M) Yadadiribhongir District.
3.Pedi Veeraiah, S/o.Sambaiah, Ag: 56yrs, Occ:Secretary, R/o. H.No.11-14-11-11/B Haripooli Colony, L.B.Nagar, Hyderabad.
4.Vppalaboina Yadaiah, S/o. Venkatachalam, Age: 50yrs, Occ:Cook, O/o.Govt S.W.Boys Hostel, Valigonda (V & M), Yadadiribhongir District.
5.Syed Khadeer, S/o.Janimiya, Age: 43yrs, Occ: Attender, O/o.M.P.D.O, Valigonda (V & M) Yadadiribhongir District.
6.Katta Shakraiah, S/o.Mangaiah Age: 50yrs, occ: Hostal Welfar Officer, R/o.Plot No.411,Sri Ramachandera Enclave, Ramagiri Nalgonda Town & Dist.
Take Summon that above named Petitioner/Plaintiff filed suit for recovery of amount against you a sum of Rs.66,012=00. So far as number of times Summons were sent through court and Regd. Post to your address of Defendants but one reason or the other it is not served upon you the above case is posted to 04-11-2024 for your appearance, you will be present before the above said court by 10-30 a.m. on the said date by person or pleader otherwise the court will pass appropriate orders against you.
(By Order of the Court)
V.Surender Reddy,
R.VENU, Advocate,
Choutuppal
Date : 07-10-2024